క్లుప్తంగా

ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నిజామాబాద్‌రూరల్: ఇస్కాన్–కంఠేశ్వర్(ఇందూరు) ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం పూలాంగ్ వద్ద గల విజయలక్ష్మీగార్డెన్స్‌లో మహాభిషేకం, ఊయల సేవ, మహా హారతి, హరినామ సంకీర్తనం, భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ఎల్‌వోసీ అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని శివాజీనగర్ ప్రాంతానికి చెందిన ఆర్.మోహన్ కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను సంప్రదించగా ఆయన సీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షల 50 వేల ఎల్‌వోసీని మంజూరు చేయించి ఆదివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఏ ఆపద వచ్చినా తక్షణమే ఆదుకుంటానన్నారు.

ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ తప్పక ధరించాలి



ఖలీల్‌వాడి: నగరంలోని బస్టాండ్‌లోని ఆర్టీసీ డిపో వద్ద హెల్మెట్ వాడకంపై ట్రాఫిక్ సీఐ వెంకటనారయణ ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. హెల్మెట్ పెట్టుకొని ప్రయాణించడం వల్ల ప్రమాదాల బారి నుంచి బయట పడే అవకాశాలు ఉంటాయని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా హెల్మెట్ లేకపోవడంతోనే మృత్యువాత పడుతున్నారని, అలాగే క్షతగాత్రులుగా మారుతున్నారని చెప్పారు. హెల్మెట్ పెట్టుకొని సురక్షితమైన ప్రయాణం చేయాలని సూచించారు. అలాగే నగరంలోని రెండో పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్ఆర్‌చౌరస్తా వద్ద వాహనదారులకు హెల్మెట్‌పై ఎస్సై యాసర్ అరాఫత్ అవగాహన కల్పించారు.

సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దీపిక అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రలో భాగంగా న్యాల్‌కల్ ఇంటిగ్రేటెడ్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో వాటర్ ప్యూరిఫైయర్స్‌ని ఏర్పాటు చేయాలని, అలాగే విద్యార్థినులకు హెల్త్ కిట్స్ అందించాలన్నారు. నాయకులు దినేష్, శివ, చక్రి, కార్తీక్, శ్రావణ్, జిషాన్ పాల్గొన్నారు.

పర్ణశాల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు



కమ్మర్‌పల్లి: నాగాపూర్‌లోని హన్మాన్ ఆలయంలో పర్ణశాల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరైనట్లు గ్రామస్తులు తెలిపారు. మంజూరు చేయించినందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డిని ఆదివారం గ్రామస్తులు సన్మానించారు. అశోక్, మల్లయ్య, కృష్ణుడు, మల్లయ్య, భాజన్న, శివానంద్, కిషన్, గంగాధర్, పెద్దులు, దిలీప్, బాబురావ్, చందుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రాజుల కృష్ణ మురళి



కమ్మర్‌పల్లి: మండలం చౌట్‌పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రాజుల కృష్ణ మురళి ఎన్నికయ్యారు. ఆదివారం సంఘం భవనంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా రాజుల ప్రసాద్, నాయిని అర్జున్, బోగ నితిన్, చిలుక రమేష్, రచ్చ రమేష్, తాటి పాముల కిషన్, బోగ జయశ్రీ, నాయిని రాజమణి, సలహాదారులుగా బోగ సుదర్శన్, రాజుల వివేకానంద్, రాజుల గణేష్‌లను ఎన్నుకున్నారు.

బంగారం@ ద్వారకానగర్

- వివిధ రకాల డిజైన్లలో ఆభరణాలు లభ్యం
- కార్పొరేట్ షాపులకు కేరాఫ్..



ద్వారకానగర్‌లో ఉన్న బంగారు దుకాణాలు

ఖలీల్‌వాడి: బంగారం అంటే ఇష్టంలేని మహిళలు ఎవరూ ఉండరు..ఇది జగమెరిగిన సత్యం. పండుగలు, పబ్బాలు వచ్చాయంటే జిల్లా ప్రజలు ఎక్కువగా నగరానికి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. నగరంలోని పాత కిసాన్‌గంజ్ వద్ద బంగారు దుకాణాలున్నప్పటికీ, కార్పొరేట్ బంగారు దుకాణాలు నిజామాబాద్‌కు క్యూ కట్టాయి. జిల్లాలో బంగారం కొనుగోలు, ఇక్కడి ప్రజల ఆర్థిక పరిస్థితులను కార్పొరేట్ సంస్థలు అంచనా వేసిన తర్వాతనే బంగారు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలోని ద్వారకానగర్(దేవీటాకీస్ చౌరస్తా) అనుకూలంగా ఉండటంతో ఈ కార్పొరేట్ బంగారు దుకాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. జిల్లాలో ఎక్కువగా బంగారం వ్యాపారం జరగడంతో బంగారు నగల వ్యాపారులు నిజామాబాద్ నగరంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దేశంలోని ప్రముఖ బంగారు నగల వ్యాపారం సంస్థలు తమ బ్రాంచ్‌లను నిజామాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్నాయి.

రకరకాల నగలతో ఆకర్షణ

గతంలో బంగారం కొనుగోలు చేసి బంగారు ఆభరణాలు చేయించుకునేవారు. ఈ బంగారు ఆభరణాలు తయారు చేసేందుకు సమయం పట్టేది. ఆభరణాలు ఇచ్చిన ఆర్డర్ ప్రకారమే తయారు చేసి ఇచ్చేవారు. వివిధ రకాల డిజైన్‌లు చేయడానికి తయారీదారులు ముందుకు వచ్చినా సరైన సమయంలో ఆభరణాలు ఇవ్వకపోవడంతో కార్పొరేట్ బంగారు దుకాణాల వైపు మహిళలు మొగ్గుచూపుతున్నారు. ఈ కార్పొరేట్ బంగారు దుకాణాలలో వివిధ రకాల డిజైన్‌లు ఉండటంతో వెంటనే డబ్బులు చెల్లించి అభరణాలు తీసుకునే వెసులుబాటు ఉండటంతో మహిళలు మొగ్గుచూపుతున్నారు. రకరకాల డిజైన్ల నగలు కార్పొరేట్ దుకాణాల్లో ఇన్‌స్టంట్‌గా దొరుకుతుండటంతో మహిళలు ఆ వైపు వెళ్తున్నారు.

పెళ్లిళ్లు, పండుగల సీజన్ ప్రారంభంతో..

ఇళ్లలో జరిగే చిన్న ఫంక్షన్‌ల నుంచి పెళ్లిళ్ల వరకు బంగారాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ కారణంగానే రోజురోజుకూ బంగారం కొనుగోళ్లు పెరుగుతున్నాయి. ఆషాడ మాసం ప్రారంభం కావడంతోపాటు కార్తీక పౌర్ణమి తర్వాత జిల్లాలో పెళ్లిళ్లు ఎక్కువగా చేస్తారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్‌తో పాటు మహారాష్ట్ర ప్రాంతాలకు చెందినవారు ఇక్కడ బంగారు నగలను కొనుగోలు చేయడానికి వస్తుంటారు.పెళ్లిళ్ల సీజన్‌లో వధూవరులకు కావాల్సిన నగలను ప్రత్యేకంగా ఈ బంగారు దుకాణాలు ప్రత్యేకంగా తయారు చేసి ఇస్తున్నారు. అన్నిరకాల నగలు దొరుకుతుండటంతో నగరంలోని ద్వారాకానగర్ బంగారు దుకాణాలకు కేరాఫ్‌గా మారింది.

వెరైటీ ఆభరణాలు లభిస్తున్నాయి

ఈ దుకాణాలలో వెరైటీ అభరణాలు లభిస్తున్నాయి. దీంతో మనకు నచ్చిన వాటిని కోనుగోలు చేయడానికి అవకాశం ఉంది. ఇప్పుడు 8 దుకాణాలు ఉండటంతో లేటెస్ట్‌గా వచ్చిన వాటిని తీసుకోవచ్చు. చిన్న ఫంక్షన్ నుంచి పెళ్లిళ్ల వరకు బంగారు ఆభరణాలన్నీ నిజామాబాద్‌లోనే తీసుకుంటున్నాం. – స్రవంతి, గృహిణి, నిజామాబాద్

ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు

మోపాల్/ఇందల్వాయి/సిరికొండ: నగరంలోని 5వ డివిజన్ పరిధిలోని బోర్గం(పి) గ్రామ పంచాయతీ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ అరి్వంద్ ధర్మపురి జన్మదిన వేడుకలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ హాజరై కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా కులాచారి దినేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్‌లో ఎంతో మంది పసిపిల్లల ప్రాణాలను కాపాడుతున్న ప్రాణదాత ధర్మపురి అరవింద్ అని అన్నారు. ధర్మపురి అరవింద్ 48వ జన్మదినం సందర్భంగా 48 మందికి ప్రధాన మంత్రి సురక్ష యోజన బీమా చేయించిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్‌ను అభినందించారు. యువత భారత ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదాల నరేష్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నిజామాబాద్ కార్పొరేషన్ మండల అధ్యక్షులు జంగిటి ఆనంద్


బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కు కేక్ తినిపిస్తున్న బీజేవైఎం నాయకులు

కుమార్, ఇందల్వాయి మండల అధ్యక్షులు రాజన్న, బీజేవైఎం జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, స్థానిక సీనియర్ నేతలు తోట శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లె బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల వసతి గృహంలో విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నిజామాబాద్‌నాగారం: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రావు అన్నారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్, ప్రేమ్ ది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఇస్లాంపుర కొజ్జాకాలనీలో స్థానికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దామోదర్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలు ఆరోగ్యం బాగుండాలంటే డెంగీ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా చూడాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముడస్సరీ, రుమాన్, వైద్యులు రవీంద్రనాథ్‌సూరి, కొలయ్య, ఖాజామొనొద్దీన్, చిదురనవీన్‌లు పాల్గొని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

జక్రాన్‌పల్లి: గన్య తండాలో మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్(హైదరాబాద్) వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తండాకు చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర దూరిబాయి, బిక్యా నాయక్ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు అజ్మీర ప్రకాష్(కార్డియాలజిస్ట్), అజ్మీర శైలజ(గైనకాలజిస్ట్) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు చంద్రమోహన్(కార్డియాలజిస్ట్), రాజేశ్వర్(పల్మాలజిస్ట్), సుజాత(ఆప్తాల్మిక్), అజ్మీర దీప్తినాయక్(ఎంబీబీఎస్), నితీష్ కుమార్(డెంటిస్ట్), రాహుల్(డెంటిస్ట్), శ్రీరామ్(కాస్మోటిక్ డెంటల్ సర్జన్) లు హాజరై రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 300 మంది రోగులకు వైద్య పరీ


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రకాష్

క్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు ఉచితంగా స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీలు విమల రాజు, రాజన్న, తండావాసులు పాల్గొన్నారు.

విజయానంద్‌కు ఉత్తమ జేసీసీ అవార్డు



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో శనివారం రాత్రి నిర్వహించిన జేసీసీ అలుమ్ని క్లబ్ మిడ్ కాన్ఫరెన్స్‌లో నిజామాబాద్ నగరానికి చెందిన జిల్కర్ విజయానంద్‌కు ఉత్తమ జేసీసీ సభ్యుడిగా అవార్డు దక్కింది. ఈ అవార్డును జేసీసీ జాతీయ ప్రతినిధులు వినయ్ మెహతా, మనోజ్ టక్కర్, జోన్ చైర్మన్ రాజు, జోన్ అధ్యక్షుడు గోవింద్ కంకాణి అందజేశారు. విజయానంద్ చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి జేసీసీ అలుమ్ని క్లబ్ ఉత్తమ జేసీసీ సభ్యుడిగా అవార్డు అందజేసింది. ఈ అవార్డు తనకు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని విజయానంద్ చెప్పారు. జేసీసీ బోర్డు సభ్యులు డీపీఎస్ గుప్తా, నవీన్ చావ్లా, విశాఖ సమీర్, జేసీఐ ఇందూర్ సభ్యులు లావణ్య, శ్రీహరి, ప్రసన్న పాల్గొన్నారు .

ఈ రోడ్డు దాటేదెలా?


అంగన్‌వాడీ కేంద్రం ఎదుట నిలిచిన వర్షపు నీరు

సిరికొండ: తూంపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద వర్షపు నీరు నిలుస్తుండటంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. వర్షపు నీటితో అంగన్‌వాడీ కేంద్రం లోపలికి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రవేశ ద్వారం ఎదుట నీరు బాగా నిలవడంతో అవే బురద నీళ్లలో నుంచి లోనికి వెళ్తున్నారు. నీళ్లలో చిన్నారులు, గర్భిణులు జారి పడిపోయే అవకాశం ఉంది. అంగన్‌వాడి కేంద్రం ఎదుట నిలిచిన నీటిని తొలగించాలని మండలాధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా చూస్తా

పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. ఆలూర్ మండలం దేగాం, ఆలూర్, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామాల్లో ఆదివారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకం తమకు కూడా రావాలని సంపన్నులు కూడా ఎదురు చూడడం సరైంది కాదన్నారు. అసలైన వారికి పథకాలు చేరినపుడే న్యాయం జరుగుతుందన్నారు.

వైద్య సేవలు అభినందనీయం

నందిపేట్(ఆర్మూర్): ప్రజలకు లబ్ధి చేకూరేలా వైద్య సేవలు చేయడం అభినందనీయమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. అయిలాపూర్‌లో ఆదివారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో కస్పా శ్యామ్ సహకారంతో ఏర్పాటు చేసి ఉచిత


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు, యువత వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. బీజేపీ నాయకులు సంజీవ్, రమేష్, శ్యామ్ పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న డీఎఫ్ఆర్వో సుధాకర్

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అటవీ, వన్యప్రాణి సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి సుధాకర్ మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణి సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. వన్యప్రాణులను వేటాడినా, అడవులను నరికినా కఠిన శిక్షలు ఉంటాయని, దీనిపై విద్యార్థులు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయుడు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జీవో విడుదల చేయాలి
- వర్గీకరణకు పీఎం మోదీ చట్టం రూపొందించాలి
- మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్


సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని, ప్రస్తుతం ఉద్యోగాల కోసం రాసిన రాత పరీక్షల్లో ఎంపికైన వారికి సైతం వర్గీకరణను వర్తింపజేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం శుభపరిణామన్నారు. ఈ వర్గీకరణను రాష్ట్రాలలో జనాభా ప్రతిపాదికన అమలు చేయాలని కోరిందని గుర్తు చేశారు. అయితే తీర్పు వచ్చి ఇన్ని రోజులైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి జీవోను విడుదల చేయకపోవడం ద్వారా మాదిగ, ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. అందుకనే సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు జీవోను వెంటనే విడుదల చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సహకారం అందించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమావేశంలో మాదిగ ఉద్యోగుల సంఘం కన్వీనర్ తెడ్డు గంగారం, కమిటీ సభ్యులు రమేష్, మారుతి, నరేందర్, శ్రీనివాస్, అబ్బులు, రాములు, సూరజ్, భాస్కర్, గంగాధర్, సలహాదారులు మహేష్, సీహెచ్ గంగాధర్ పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న పడకల్ పెద్ద చెరువు



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగుపై నుంచి పొంగిపొర్లుతోంది. చెరువులోని నీరు అలుగుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెరువు వద్దకు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు. కొందరు నీటిలో జలకాలాడుతూ ఎంజాయ్ చేస్తున్నారు. పూర్తిగా నిండడంతో పడకల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భీమ్‌గల్: మండలంలోని జాగిర్యాల్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై, అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులు ఉన్నారు.



సీపీఆర్‌పై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్ నగర్ లో గల అశోక అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో సీపీఆర్‌పై ఆదివారం డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్యుడు మనోహర్ అవగాహన కల్పించారు. ఆపద కలిగినప్పుడు ఫస్ట్ ఎయిడ్ ఎలా చేయాలి..సీపీఆర్ ఎలా చేయాలో వారికి వివరించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,100	వెండి (కిలో)	88,900
22 క్యారెట్స్	68,357		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	35	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
చిక్కుడుకాయ	50	70	గోబిగడ్డ	35	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	35	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీ నగర్ సుబ్రమ్మణ్యం - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రమ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్-2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రమ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రమ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)